# అక్షరశక్తి

The Power of Pen

Evening Daily

సంపుటి: 20 | సంచిక: 311 | వరంగల్ | గురువారం, 17 సెప్టెంబర్ 2026 | పేజీలు: 08


బీసీలకు అధికారం ఒకరు పెడితే వచ్చే బిక్ష కాదు.. న్యాయంగా వచ్చే రాజకీయ వాటా, వాటినే అడుగుతున్నాము. మెజారిటీగా ఉన్న బిసిలు రాజకీయ అంతిమ తీర్పు ఇవ్వగల శక్తి ఉన్నవాళ్లే అని ఓబీసీ ప్రెసిడెంట్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. బీసీలకు న్యాయం జరిగే వరకూ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. జనరల్ స్థానాలు అన్ని వర్గాల వారు పోటీ చేసే అవకాశమున్నవని, కానీ అవి ఒక్క వర్గానికే పరిమితమైనట్లుగా మారాయని విమర్శించారు. నోట్లు కొందరివి.. ఓట్లు బీసీలవిగా మారిన పరిస్థితిని ఇక మార్చాల్సిన సమయం వచ్చిందన్నారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, ఉద్యోగాలు, విద్య, ఆర్థిక అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. బీసీ ఉద్యమంలో డప్పులు ఎన్ని ఉన్నా శబ్దం చేసే లక్ష్యం..భావజాలం ఒకటే అని స్పష్టం చేశారు. డిజిటల్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో తన రాజకీయ, విద్యా, సామాజిక ప్రస్థానంతో పాటు వరంగల్ అభివృద్ధి, బీసీల హక్కులు, భవిష్యత్ కార్యాచరణపై సుందర్‌రాజ్ యాదవ్ మాట్లాడారు.

*- అక్షరశక్తి, ప్రధాన ప్రతినిధి*



# బీసీలను ఏకం చేస్తాం

## మాకు పథకాలు కాదు.. సీట్లు కావాలి

- బీసీలకు న్యాయం జరిగే వరకూ ఉద్యమం
- జనరల్ సీట్లు అందరివీ
- నోట్లు వాళ్లవి.. ఓట్లు మావి.. ఇక కొనుడు బంద్ చేయాలి
- వరంగల్ జనరల్ మేయర్ స్థానం బీసీలకే దక్కాలి
- అక్టోబర్‌లో పరకాలలో బీసీల బహిరంగ సభ
- ఉమ్మడి వరంగల్‌లో 8 భారీ సభలు..
- ఓబీసీ ప్రెసిడెంట్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్



SPECIAL PAGE

# నగరాభివృద్ధికి శ్రీకారం..

- వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ప్రపంచ బ్యాంకు సహకారం..
- వరంగల్ నగరంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం పర్యటన
- హనుమకొండ కుడా కార్యాలయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో సమావేశమైన మంత్రులు, అధికారులు
- 300 మిలియన్ డాలర్ల రుణానికి సుముఖత



వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు పూనం అహ్లువాలియా ఖనిజో, అపూర్వ సెన్వి, నేహా ప్రవాస్ కుమార్ మిశ్రా, వెంకటరావు భయాన సమావేశమయ్యారు.

*- అక్షరశక్తి, హనుమకొండ*

6



# మహిళా సంఘాలకు రూ.22.50 కోట్ల బ్యాంకు రుణాలు

## మహిళాభివృద్ధికి పెద్దపీట... మంత్రి సీతక్క వెల్లడి

5




## వ్యవసాయంలో నూతన పోకడలతో ముందుకు సాగాలి

**అక్షరశక్తి,హసన్ పర్తి:** అనంతసాగర్‌లోని ఎస్ఆర్ యూనివర్సిటీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కోరమాండల్ ఫర్టిలైజర్స్ వైస్ ప్రెసిడెంట్, 40 పైబడి సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన జి.వి. సుబ్బారెడ్డి ని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అగ్రికల్చర్ విద్యార్థులను ఉద్దేశించి జి.వి. సుబ్బారెడ్డి చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. వివిధ వ్యవసాయ ఉత్పత్తులు, ఆధునిక వ్యవసాయ విధానాల గురించి వివరిస్తూ, భవిష్యత్తులో భారతదేశ ఆహార అవసరాలను తీర్చేలా విద్యార్థులు వ్యవసాయ రంగంలో నూతన పోకడలు, ఆధునిక పద్ధతులతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. వ్యవసాయ రంగంపై ఆయనకున్న అపారమైన అనుభతోతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని నిమ్మల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్ఆర్ యూనివర్సిటీ ఫౌండర్ వరదారెడ్డి సమక్షంలో జి.వి. సుబ్బారెడ్డిని కలిసి వారు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు నేటి యువతకు తనలాంటి సామాజికవేత్తలకు ఆదర్శప్రాయం అని అభినందనలు తెలిపారు.

## ఆత్మగౌరవానికి సజీవ సాక్ష్యం ప్రజా పాలన దినోత్సవం



**అక్షరశక్తి, హన్మకొండ:** తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, పోరాట పటిమకు ప్రజా పాలన దినోత్సవం సజీవ సాక్ష్యమని టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. గురువారం నక్కలగుట్ట విద్యుత్ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.తెలంగాణ ప్రజలు నిజాం, రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగించిన పోరాటం చారిత్రాత్మకమన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన ఆపరేషన్ పోలో అనంతరం తెలంగాణ భారత ప్రజాస్వామ్య యూనియన్‌లో అంతర్భాగమైందని తెలిపారు.ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందించడమే అమరవీరులకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ప్రజానుకూలమైన, పారదర్శక సేవలందిస్తూ సంస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వి. తిరుపతి రెడ్డి, టి. మధుసూదన్, సి. ప్రభాకర్, సీవీవో బోనాల కిషన్, సీఈలు, సీజీఎంలు, జీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల జాబితా షెడ్యూల్ విడుదల

**అక్షరశక్తి, హైద్రాబాద్:** 2027 మార్చిలో మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాల్లో ఖాళీలు ఏర్పడనున్న నేపథ్యంలో కొత్తగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ మేరకు సెప్టెంబర్ 28, 2026న ఓటర్ల జాబితా ప్రక్రియపై ప్రజా నోటీసు విడుదల చేయనున్నారు. అక్టోబర్ 15న పత్రికల్లో తొలి పునఃప్రచురణ, అక్టోబర్ 25న రెండో పునఃప్రచురణ చేపట్టనున్నారు. ఫారం 18 దరఖాస్తుల స్వీకరణకు నవంబర్ 6 చివరి తేదీగా నిర్ణయించారు. నవంబర్ 20 నాటికి ముసాయిదా ఓటర్ల జాబితా ముద్రణ పూర్తి చేసి, నవంబర్ 25న ముసాయిదా జాబితాను ప్రచురించనున్నారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను డిసెంబర్ 25 నాటికి పూర్తి చేసి, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు.ప్రస్తుత ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్న గ్రాడ్యుయేట్లు కూడా ఈసారి కొత్తగా సవరించిన ఫారం 18లో తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. దరఖాస్తుతో పాటు అర్హతకు సంబంధించిన అవసరమైన ధ్రువపత్రాలు, సర్టిఫికెట్ల ధృవీకరించిన కాపీలను సమర్పించాలని సూచించింది. దీంతో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల ఓటర్లుగా అర్హత కలిగిన వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## కాకతీయుల సాండ్‌బాక్స్ సాంకేతికత చరిత్రలో ప్రత్యేకం





వాలయాలు, నగరాలను అత్యున్నత నిర్మాణ నైపుణ్యంతో అభివృద్ధి చేశారని తెలిపారు.రామప్ప దేవాలయ నిర్మాణ విశిష్టతను వివరిస్తూ సుమారు 850 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయాన్ని భూకంపాలను తట్టుకునేలా సాండ్‌బాక్స్ సాంకేతికతతో నిర్మించారని నిర్మించబడిందని, దాని నీటితో సుమారు 30 వేల ఎకరాల భూమికి సాగునీరు అందేదని తెలిపారు.కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుహాసిని అధ్యక్షత వహించారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ డి. సురేష్‌బాబు, సర్టిఫికెట్ కోర్సు కన్వీనర్ డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ పి. నరేష్, డాక్టర్ బి. జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు. కాకతీయ నిర్మాణాల్లోని సాంకేతిక నైపుణ్యం, శిల్పకళ, జలవనరుల నిర్వహణ నేటికీ అధ్యయనానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని వక్తలు పేర్కొన్నారు.

## అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన డీఎస్ జగన్‌కు ఘన సత్కారం

**అక్షరశక్తి,హైదరాబాద్:** ఐ అండ్ పీఆర్ అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన ధర్మసోత్ జగన్‌ను ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బాదావత్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, జర్నలిస్టులకు మధ్య సమన్వయకర్తగా ఐ అండ్ పీఆర్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో అధికారులు, మీడియా మధ్య సమన్వయం ముఖ్యమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో జగన్ అందించిన సేవలకు గుర్తింపుగా అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందడం అభినందనీయమన్నారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు లావుడియా రాము నాయక్, రాష్ట్ర




ప్రధాన కార్యదర్శి తేజావత్ భీముడు నాయక్ మాట్లాడుతూ డీఎస్ జగన్‌కు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టులకు, ప్రభుత్వానికి మధ్య సత్సంబంధాలను కొనసాగిస్తూ మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహిళా వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు గుగులోతు కళ్యాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లావుడియా రమేష్, తునఘర్ సైదులు, బానోతు రవిచంద్ర, మనావత్ రవీందర్, పాతలావత్ మోహన్‌తో పాటు పలువురు ట్రైబల్ జర్నలిస్టులు పాల్గొని డీఎస్ జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేద కుటుంబాలకు భరోసా

**చంద్రయ్యపల్లిలో రూ.40 వేల చెక్కు అందజేత**

అక్షరశక్తి,దుగ్గొండి: మండలం చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన ఈర్ల రాజు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.40 వేల చెక్కును కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి తాళ్ల రవీందర్ అందజేశారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈర్ల రాజు తండ్రి సూరయ్య కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ఈ ఆర్థిక సాయం మంజూరైంది. మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షుడు పాండవుల రామకృష్ణ సమక్షంలో చెక్కును అందించారు.ఈ సందర్భంగా తాళ్ల రవీందర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పాండవుల రామకృష్ణ, సీనియర్ నాయకులు ఆరెల్లి ప్రకాష్, లక్క రాజు, పాండవుల శ్రీనివాస్, ఈర్ల కొమ్మలు, కక్కెర్ల సదానందం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఈర్ల రాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఓటు బ్యాంకు రాజకీయాలతో విమోచన దినోత్సవాన్ని విస్మరించారు





**అక్షరశక్తి, వరంగల్:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా బీజేపీ కార్యాలయంతో పాటు వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్‌లోని 34వ డివిజన్‌లో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. నిజాం నిరంకుశ పాలన, ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటాన్ని ఆయన స్మరించుకున్నారు. పరకాల, బైరాన్‌పల్లి వంటి ప్రాంతాల్లో జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ, అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను పొందారని పేర్కొన్నారు.గంట రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాముఖ్యతను విస్మరించాయని విమర్శించారు. ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం ఒత్తిళ్లకు లొంగి తెలంగాణ చరిత్రను ప్రజలకు దూరం చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తూ తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే విమోచన దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా, ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. బైరాన్‌పల్లి, పరకాల వీరుల పోరాట స్ఫూర్తిని రాబోయే తరాలకు అందించడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బైరి శ్యాంసుందర్, సుంచు కేశవ్, తాళ్లపెల్లి శ్రీనివాస్, మార్తా ఉషారాణి, మదాసు రాజు, సుర శ్రీనివాస్, కందుకూరి విజయ్, బోడకుంట్ల శివశంకర్, జన్ను ప్రభాకర్, శెట్టి రమేష్, టీవీఎల్ఎన్ శ్రీనివాస్, గందె అమర్, స్రవంతి, సాగరిక, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. ధర్మారం బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, గడల కుమార్, కనుకుంట్ల రంజిత్ కుమార్, గోకే వెంకటేష్, బోడ విజయ్, కంది క్రాంతి కుమార్, దండు కిషన్, మెంతుల యాదగిరి, ముద్దసాని కృష్ణ, గోదాసి అశ్విన్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**అక్షరశక్తి, వరంగల్:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని వరంగల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖిలా వరంగల్‌లోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం ఐడీఓసీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. వందేమాతరం, జాతీయ గీతం, రాష్ట్ర గీతం ఆలాపన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్ తదితరులు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ప్రత్యేకమైన రోజని, హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన ఈ రోజును ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడిన కుమ్రం భీమ్, దొడ్డి కొమురయ్య, రావి నారాయణరెడ్డి, స్వామి రామానందతీర్థ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, చాకలి ఐలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి తదితర పోరాటయోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కాళోజి, దాశరథి, సుద్దాల హనుమంతు, మగ్దూం మొహియుద్దీన్, షోయబుల్లా ఖాన్ తదితర సాహితీమూర్తులకు నివాళులర్పించారు.ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తోందని విజయలక్ష్మి తెలిపారు. రైతు భరోసా, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా శక్తి, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. వరంగల్ జిల్లాలో రైతు భరోసా కింద 1,58,201 మంది రైతులకు రూ.162.03 కోట్ల ఆర్థిక సహాయం అందించామని,



1,41,259 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 9,534 ఇళ్లు మంజూరు కాగా, 3,269 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు, గ్రామీణ ఉపాధి హామీ, పింఛన్లు, ఉచిత సన్నబియ్యం, ఆరోగ్యశ్రీ, విద్యా సంక్షేమ కార్యక్రమాలను కూడా విస్తృతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఆమె తెలిపారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డు, ఆధునిక బస్టాండ్, వరంగల్ విమానాశ్రయ విస్తరణ, హెల్త్ సిటీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల నివారణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించి డ్రగ్స్ రహిత



జిల్లాగా వరంగల్‌ను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేర కార్పొరేషన్ చైర్మన్ వెంకట్రాజం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, అదనపు కలెక్టర్లు గణేష్, కిషోర్ కుమార్, డీఆర్వో విజయలక్ష్మి, ఆర్డీవో సుమ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగార్థులకు 20న స్క్రీనింగ్ టెస్ట్

**అక్షరశక్తి, హనుమకొండ క్రైమ్:** పోలీసు శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించేందుకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నారు. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన అభ్యర్థుల కోసం ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ల సహకారంతో ఈ పరీక్షను నిర్వహిస్తున్నారు. ఈ నెల 20వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్క్రీనింగ్ టెస్ట్ జరుగుతుంది. పరీక్షలో పాల్గొనదలచిన అభ్యర్థులు ముందుగా గూగుల్ ఫామ్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలి.

**పరీక్ష నిర్వహించే కేంద్రాలు:**

**వరంగల్:** CKM కళాశాల, దేశాయిపేట

**హనుమకొండ:** SVS కళాశాల, రామారం

**జనగామ:** CJIT ఇంజినీరింగ్ కళాశాల, యశ్వంతపూర్ క్రాస్‌రోడ్

**పరకాల:** ప్రభుత్వ జూనియర్ కళాశాల

**నర్సంపేట:** BITS కళాశాల, లక్నేపల్లి

పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**అక్షరశక్తి, వరంగల్:** రంగసాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ జాతీయ జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో సాగుతోందని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా చరిత్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ ఆర్. ప్రేమలత, చరిత్ర విభాగాధిపతి డాక్టర్ కృష్ణవేణి ప్రజా పాలన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. పరమేష్, డాక్టర్ పి.ఎల్.ఎన్. మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్లకు కిట్లు అందజేత

**అక్షరశక్తి,హన్మకొండ:** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా హన్మకొండ ఐడీఓసీలో వరంగల్ జిల్లా సర్వే మరియు రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో రీ సర్వేలో భాగంగా లైసెన్డ్ సర్వేయర్లకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా లైసెన్స్‌డ్ సర్వేయర్లకు కిట్లను అందజేశారు.భూముల రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన పరికరాలతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. భూముల కొలతలు, సర్వే పనులను నాణ్యతతో చేపట్టి రైతులకు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్ , ఎడి సర్వే మరియు రికార్డ్స్ అధికారి శ్రీనివాసులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల భద్రతే ప్రధాన లక్ష్యం



**అక్షరశక్తి, హనుమకొండ:** మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల ని వరంగల్ అడిషనల్ డీసీపీ బాలస్వామి అన్నారు. కాజీపేటలోని తాళ్ల పద్మావతి ఇంజనీర్ కళాశాలలో విద్యార్థులు, వి ద్యార్థినులకు షీ టీమ్, సైబర్ నేరాలు, మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల స్వామి, క్రైమ్ ఏసీపీ సదయ్య మాట్లాడుతూ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చా ట్, టెలిగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు ఒంటరిగా తెలియని ప్రాంతాలకు ప్రయాణించే సమయంలో టీసేఫ్ యాప్‌ను వినియోగించుకోవాలని, ఉద్యోగ ప్రదేశాల్లో అసభ్యకరంగా ప్రవర్తించే వ్యక్తులు, ఆకతాయిల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.మహిళలపై ఎవరైనా అనుచి తంగా లేదా అసభ్యంగా ప్రవర్తిస్తే ధైర్యంగా వెంటనే షీ టీమ్‌కు సమాచారం అం దించాలని అధికారులు సూచించారు. సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. షీ టీమ్‌కు సంబంధించిన ఫిర్యాదుల ను పోలీస్ కమిషనర్ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నంబర్ 8712685270కు పంపవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సెలింగ్‌తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రి న్సిపాల్ వేణు, అధ్యాపకులు, క్రైమ్ ఏసీపీ సదయ్య, షీ టీమ్ సీఐ సువర్ణ, ఎస్ఐ రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ డిక్లరేషన్ ఎక్కడ..?



**అక్షరశక్తి,సంగెం:** చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గిరిజన డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంగెం మండలంలోని పలు తండాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు పో చమ్మతండా, వి.ఆర్.ఎన్.తండా, బిక్కోజినాయక్‌తండా, బాలునాయక్‌త ండా, సోమ్లాతండా, పెద్దతండా, నర్సానగర్‌లలో గిరిజనులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోం దని ఆరోపించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడంతో పాటు తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు స్వయంపాలనకు బాటలు వేశారని నాయకులు గుర్తు చేశారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించి డిక్లరేషన్‌లోని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలు జరిగే వరకు బీఆర్ఎస్ ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, తండాల నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, గిరిజ నులు పాల్గొన్నారు.

## సోమిడి ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా విశ్వకర్మ యాగం



అక్షరశక్తి,కాజీపేట: విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని సోమిడి గ్రామంలోని అభయ ఆంజ నేయస్వామి దేవాలయంలో విశ్వక ర్మ యాగాన్ని ఘనంగా నిర్వహించా రు. వేద పండితులు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం విశ్వక ర్మ భగవానునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణ కార్యక్రమాలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమిడి పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

# నాలుగు దశాబ్దాల విద్యాసేవకు ఘన గుర్తింపు

**మంత్రి సీతక్క చేతుల మీదుగా ములుగు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కందాల రమేష్ గౌడ్**



**అక్షరశక్తి,ములుగు:** విద్యారంగానికి నాలుగు దశాబ్దాలకు పైగా సేవలందిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన విద్యావే త్త, విద్యాసంస్థల నిర్వాహకుడు కందాల రమేష్ గౌడ్‌కు ములుగు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2026 లభించింది. ములుగు ఐడీఓసీ మీటింగ్ హాల్‌లో గురువారం నిర్వహించిన గురుపూజోత్సవం-2026 కార్యక్రమంలో రాష్ట్ర మహిళా-శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రం, జ్ఞాపికను అం దుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. 1988లో ఉపాధ్యాయుడిగా ప్రస్థానం ప్రారంభించిన కందాల రమేష్ గౌడ్.. ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు, కర స్పాండెంట్, విద్యాసంస్థల నిర్వాహకుడు, విద్యా వేత్తగా సేవలందించారు. 1992లో ములుగులో శ్రీ అరవింద విద్యామందిర్ స్థాపనలో భాగస్వా మిగా నిలిచి, సుమారు 25 సంవత్సరాల పాటు సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యా యుడిగా, కరస్పాండెంట్‌గా పనిచేశారు. ప్రస్తు తం ములుగులోని సెయింట్ ఆంథోనీస్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్‌గా కొనసాగుతూ వి ద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధి, ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాభివృద్ధి, నాణ్యమైన విద్య కోసం కృషి చేస్తున్నారు. ఆయన సోదరుడు డాక్టర్ కందాల రామయ్య 2022 జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం విశేషం.కందాల రమేష్ గౌడ్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్క డంపై సెయింట్ ఆంథోనీ పాఠశాల యాజమాన్య సభ్యులు కవిత, వెంకటప్పారెడ్డి, రవి, మధు, ట్రస్మ ప్రతినిధులు వీరమల్లు, సురేందర్, డాక్టర్ కందాల రామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదం డ్రులు, విద్యావేత్తలు, ములుగు ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# సెప్టెంబర్ 17 చరిత్రను ప్రజలు గుర్తుంచుకోవాలి



**అక్షరశక్తి,జనగామ:** సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధా న్యతను ప్రజలు గుర్తుంచుకోవాలని జనగామ ఎమ్మె ల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో జనగామ ప్రాంతం కీలక పాత్ర పోషించిందని, బైరాన్‌పల్లి అమరవీరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు గుర్తుచేయాల్సిన అవసరం ఉంద న్నారు. జనగామలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సెప్టెంబర్ 17ను కొందరు విమోచన దినంగా, మరికొందరు విలీన దినంగా పేర్కొంటారని, నాటి హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చర్యలతో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని తెలిపారు. బైరాన్‌పల్లి ఘటనలో 130 మంది అమరులయ్యారని పేర్కొంటూ వారి త్యాగాలను గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మతో పాటు పలువురు పోరాట వీరులు భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడా రని గుర్తుచేశారు.జనగామ ప్రాంతంలో సాగునీరు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలతో కలిసి పోరాడాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలు పునిచ్చారు. సమ్మక్కసారక్క ప్రాజెక్టు, టన్నెల్ ద్వారా గతంలో సాగునీరు అందేదని, ప్రస్తుతం నీటి సరఫ రాలో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం ఎస్టీ రిజర్వేషన్ల పెంపు, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం వంటి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. తనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన భూ ఆరోపణలు అవాస్తవమని, వట్టినాగులపల్లిలో తాను కొనుగోలు చేసిన భూమికి 2008లోనే ఎన్ఓసీ వచ్చిందని, కోర్టు ఆదేశాలు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కా రం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్య ఉంటూ నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు.

# భద్రకాళీ దేవస్థానం హుండీ లెక్కింపు.. రూ.72.30 లక్షల ఆదాయం





**అక్షరశక్తి, వరంగల్:** వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీలను విప్పి లెక్కింపు నిర్వహించగా రూ.72,30,387 ఆదాయం సమకూరింది. ఈ మొత్తాన్ని హనుమకొం డలోని కెనరా బ్యాంకు శాఖలో జమ చేసినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు. హుండీ లెక్కింపులో విదేశీ కరెన్సీ కూడా లభించింది. ఇందులో 628 అమెరికా డాలర్లు, 5 కెనడా డాలర్లు, 110 యూఏఈ దిర్హామ్‌లు, 10 బ్రిటిష్ పౌండ్లు, 60 అరేబియా కరెన్సీ యూనిట్లు, 10 యూరోలు ఉన్నాయి. హుండీలో లభించిన మిశ్రమ బంగారం, వెండిని తిరిగి హుండీలోనే వేయడం జరిగింది. హుండీ లెక్కింపు కార్య క్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జిల్లా పరిశీలకులు ఎన్. కవిత, దేవస్థాన ఈఓ, ఏసీ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, లక్ష్మి శ్రీనివాస్ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు జి. కృష్ణారెడ్డి, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి అధ్యక్షుడు జి. నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది సభ్యుల తో పాటు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# గురువులే సమాజ నిర్మాతలు





**అక్షరశక్తి,ములుగు:** తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే, గురువులు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతమైన జీవితాన్ని ప్రసాదిస్తారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గురుపూజోత్సవం2026 సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే సమాజ నిర్మాతలని, ప్రతి వ్యక్తి విజయానికి గురువుల బోధన, మార్గదర్శనం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

విద్యార్థుల జీవితాలను కేవలం మార్కులతో ముడిపెట్టకుండా, వారి ఆసక్తి, సృజనాత్మకత, ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. చదువుతోపాటు సంస్కారం, నైతిక విలువలు, శ్రమ విలువ, సామాజిక బాధ్యతను నేర్పాలని, క్రీడలు, శారీరక శ్రమ, వ్యవసాయం, ప్రకృతిపై అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చేందుకు త్వరలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు పోలీసు ఉద్యోగాల కోసం సుమారు 250 మందికి ఉచిత శిక్షణ అందిస్తున్నామని, ఉద్యోగ మేళాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.

ఉపాధ్యాయుల సమష్టి కృషితో పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని కలెక్టర్ హేమంత్ సహదేవరావు అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న విద్యా సంవత్సరంలోనూ మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం జిల్లాలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను మంత్రి సీతక్క శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్లు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, గుమ్మడి సోమయ్య, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, డీఈఓ ఎ.సిద్ధార్థరెడ్డి, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు రూ.22.50 కోట్ల బ్యాంకు రుణాలు

- మహిళాభివృద్ధికి పెద్దపీట
- మంత్రి సీతక్క వెల్లడి



**అక్షరశక్తి,ములుగు:** మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా ములుగు జిల్లాలో 265 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన రూ.22.50 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులను జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌లతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ఒక్కో స్వయం సహాయక సంఘానికి రూ.20 లక్షల వరకు బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. వడ్డీ లేని రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు వెల్లడించారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలు, స్థానిక వనరులకు అనుగుణంగా స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం వేడుకల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇప్ప పువ్వు లడ్డు స్టాల్‌ను మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రవిచందర్, అదనపు ఎస్పీ, ఆర్డీఓ కృష్ణవేణి, జిల్లా రెవెన్యూ అధికారి, మున్సిపల్ వైస్ చైర్మన్, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, ఏపిడి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సంఘ సహాయకులు, గ్రామ సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# హనుమకొండ కలెక్టరేట్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

- జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**అక్షరశక్తి, హనుమకొండ:** తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధి గా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయగీతం తో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ప్రజా పాలన దినోత్సవం వేడుకలకు హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం, రాష్ట్ర, జిల్లా ప్రగతి సంబంధిత వివరాలను తెలియజేస్తూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి, కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, డీఆర్వో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీయూ లో తెలంగాణ విమోచన దినోత్సవం

**అక్షరశక్తి, నల్గొండ:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో గురువారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కొప్పుల అంజి రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన 1948లో నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల త్యాగాలు, ఆపరేషన్ పోలో తదితర చారిత్రక పరిణామాలను గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం ప్రాధాన్యతను వివరించారు. ప్రొఫెసర్ కొప్పుల అంజి రెడ్డి మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. విద్య, పరిశోధనలో రాణించడంతో పాటు సామాజిక సేవ, గ్రామీణాభివృద్ధి, విలువల ఆధారిత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కులం, ప్రాంతం, రాజకీయ అనుబంధాలకు అతీతంగా ఐక్యతతో పనిచేస్తూ సమాజ, దేశాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. తెలంగాణ చరిత్రపై భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించేందుకు చరిత్ర, సామాజిక శాస్త్రాల విద్యార్థులు మౌఖిక చరిత్రలను నమోదు చేసి, క్షేత్రస్థాయి అధ్యయనాలు, పరిశోధనలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు అమరవీరులకు పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమానికి కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ అలువాల రవి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్‌కుమార్ మిర్యాల, డైరెక్టర్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రొఫెసర్ ఆకుల రవి, యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరీష్, అకడమిక్ అఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంతి, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు

### రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఎర్రబెల్లి దయాకర్ రావు

**అక్షరశక్తి,హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేసిన భూ ఆరోపణలు పూర్తిగా అసత్యమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఖండించారు. తాను భూ కబ్జాలకు పాల్పడినట్లు ఆధారాలు చూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఆయన సవాల్ చేశారు. తమ వారసత్వ భూములను విక్రయించి రాజకీయాలు చేశామని, భూ కబ్జాలకు పాల్పడలేదని పేర్కొన్నారు. తనపై, తమ నాయకులపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. భూ వ్యవహారాలపై నిజానిజాలు తేల్చేందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. అధికారులను అడ్డుపెట్టుకుని బెదిరింపులకు పాల్పడితే ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు. కేటీఆర్, హరీశ్ రావు తదితర బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తారనే భయంతో వారిని అసెంబ్లీకి రానివ్వకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ కోసం పదవులకు రాజీనామాలు చేసిన కేసీఆర్‌ను విమర్శించే అర్హత రేవంత్ రెడ్డికి లేదని పేర్కొంటూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముందుగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



# నగరాభివృద్ధికి శ్రీకారం..

- వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ప్రపంచ బ్యాంకు సహకారం..
- వరంగల్ నగరంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం పర్యటన
- హనుమకొండ కుడా కార్యాలయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో సమావేశమైన మంత్రులు, అధికారులు
- 300 మిలియన్ డాలర్ల రుణానికి సుముఖత





**అక్షరశక్తి, హనుమకొండ:** వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు పూనం అహ్లువాలియా ఖనిజో, అపూర్వ సెన్వి, నేహా ప్రవాస్ కుమార్ మిశ్రా, వెంకటరావు భయాన సమావేశమయ్యారు. గురువారం హనుమకొండ లోని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ,వరంగల్ జిల్లాలో కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తేజావత్ వెంకన్న, ఇతర అధికారులు వరంగల్ నగర అభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులపై సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ నగరంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్న ప్రాంతాల్లో ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులు పర్యటించారు. ఈ సమావేశంలో వరంగల్ నగరంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల ప్రాజెక్టు వివరాలపై చర్చించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు కలెక్టర్లు, అధికారులు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 300 మిలియన్ అమెరికన్ డాలర్ల రుణ ప్రతిపాదనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రపంచ బ్యాంకుకు ప్రతిపాదనలు సమర్పించగా, ప్రపంచ బ్యాంకు సూత్రప్రాయంగా రుణానికి ఆమోదం తెలిపిన నేపథ్యంలో జిల్లాలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం పర్యటన నిర్వహించారు.



ఈ సందర్భంగా నగరాభివృద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు రుణం కింద చేపట్టేందుకు అర్హత కలిగిన ప్రాజెక్టులు, ప్రాజెక్టుల ప్రతిపాదనలు ఏ విధంగా ఉండాలి, డీపీఆర్‌లను ఏ గడువులోగా సమర్పించాలి, తదితర అంశాలపై ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్లు, అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ రుణ సహాయంలో 70 శాతం ప్రపంచ బ్యాంకు రుణంగా, మిగిలిన 30 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఉండే విధంగా ప్రతిపాదన రూపొందించినట్లు అధికారులు వివరించారు. వరంగల్ నగరానికి ప్రతిపాదించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించి ఇప్పటికే సిద్ధంగా ఉన్న పలు అభివృద్ధి ప్రతిపాదనలను ప్రపంచ బ్యాంకు బృందానికి అధికారులు వివరించారు. ఇందులో ముఖ్యంగా అశోక జంక్షన్, భద్రకాళి ఆలయం ప్రాంతాల్లో మల్టీ లెవల్ కారు పార్కింగ్, సెంట్రల్ ప్లాజా పునర్నిర్మాణ పనులు, రోప్‌వే, సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి, సమగ్ర స్టార్మ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ తదితర ప్రాజెక్టులు ఉన్నాయి.


ఇప్పటికే డీపీఆర్ సిద్ధంగా ఉండి, టెండర్లు పూర్తయి అవార్డు దశకు చేరుకున్న ప్రాజెక్టులకు మొదటి ప్రాధాన్యత లభించే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు తెలిపారు. అదేవిధంగా రెండో దశలో డీపీఆర్‌లు సిద్ధమవుతున్న ప్రతిపాదిత ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను సమర్పిస్తే, వాటిని పరిశీలించి అర్హత ఆధారంగా రుణ సహాయానికి పరిగణించే అవకాశం ఉందని బృందం ప్రతినిధులు వివరించారు. వరంగల్ నగరవ్యాప్తంగా సమగ్ర స్టార్మ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే సిద్ధంగా ఉన్నందున, ఈ ప్రాజెక్టును మొదటి దశలోనే ప్రపంచ బ్యాంకు రుణ సహాయానికి ప్రతిపాదించే అవకాశం ఉందని, మిగతా ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన సిద్ధం చేసి తదుపరి దశలో సమర్పించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు తెలిపారు.

దీనిపై ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం స్పందిస్తూ వరంగల్ చారిత్రక, వారసత్వ ప్రాధాన్యత కలిగిన నగరంగా ఉన్నందున హెరిటేజ్, పర్యాటక రంగాల అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నగరంలోని చారిత్రక ప్రాంతాలను పరిరక్షిస్తూ పర్యాటక, మౌలిక వసతులను అభివృద్ధి చేసే విధంగా ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. హెరిటేజ్ ప్రాజెక్టుల పరిధిలో చేపట్టనున్న పనులు, వాటిలో చేర్చాల్సిన వివిధ అంశాలపై కూడా ప్రపంచ బ్యాంకు బృందం ప్రతినిధులు అధికారులకు పలు సూచనలు చేశారు.

ప్రపంచ బ్యాంకు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతిపాదనలు, డీపీఆర్‌లను సిద్ధం చేసి సమర్పించడం ద్వారా వరంగల్ నగరంలో మౌలిక వసతులు, రవాణా, డ్రైనేజీ, పర్యాటకం, హెరిటేజ్ పరిరక్షణ, పట్టణ సుందరీకరణ తదితర రంగాల్లో సమగ్ర అభివృద్ధికి బాటలు వేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఇతర అధికారులతో పాటు కన్సల్టెంట్ ప్రతినిధి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల సందర్శన

**అక్షరశక్తి, హనుమకొండ:** ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఉమ్మడి జిల్లాలోని హనుమకొండ జిల్లా, వరంగల్ జిల్లా మరియు ములుగు జిల్లా లో ఉన్న చారిత్రక ప్రదేశాలను సందర్శించారు. వాటిలో భాగంగా, భద్రకాళి ఆలయం, వెయ్యి స్థంభాల దేవాలయం, వరంగల్ కోట, అభివృధి పనులను పరిశీలించారు కొత్తవాడ ధరీస్, కార్పెక్ట్స్ , భద్రకాళి బండ్ అభివృధి పనులను పరిశీలించారు. హెరిటేజ్ మ్యూజియం , మ్యూజికల్ నైట్స్ వీక్షించారు. అంతేగాకుండా, ప్రపంచ చారిత్రక దేవాలయం రామప్ప, మేడారం



సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్నారు, లక్నవరం సరస్సులో విహారించారు. ఈ కార్యక్రమం లో KUDA CPO అజిత్ రెడ్డి, టూరిజం అధికారులు పాల్గొన్నారు.





## ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.లక్ష మోసం

### ఏపీకి చెందిన సైబర్ నేరస్తుడి అరెస్ట్




**అక్షరశక్తి, పర్వతగిరి:** ప్రధానమంత్రి కిసాన్ యోజన (PM కిసాన్)లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.లక్ష తీసుకుని మోసానికి పాల్పడిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తిని పర్వతగిరి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పర్వతగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన మాచర్ల ఆనంద్ సాగర్, రామయ్య కుమారుడు, పర్వతగిరి మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన కన్నెబోయిన రాజును సంప్రదించి PM కిసాన్ యోజనలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. ఈ క్రమంలో రాజు నుంచి రూ.లక్ష తీసుకున్నాడు. అయితే ఉద్యోగం ఇప్పించకపోవడంతో పాటు తీసుకున్న డబ్బును తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేశాడు. తాను మోసపోయినట్లు గుర్తించిన కన్నెబోయిన రాజు ఈ విషయంపై పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు ఆనంద్ సాగర్ విజయవాడలో పనిచేస్తున్న కార్యాలయానికి చేరుకున్న పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సంతోష్ తెలిపారు.

GUEST COLUMN

# ప్రాజెక్ట్ మ్యూస్–ఒనోస్(ONOS): జ్ఞానాన్ని పరిశోధనకు జ్ఞాన వారధి

ఒక విశ్వవిద్యాలయ గ్రంథాలయంలో వేలాది పుస్తకాలు ఉండటం మాత్రమే సరిపోదు. ఆధునిక పరిశోధనకు ప్రపంచవ్యాప్తంగా వెలువడుతున్న తాజా పరిశోధనా వ్యాసాలు, శాస్త్రీయ జర్నళ్లు, సమీక్షలు, సిద్ధాంతాలు, అంతరశాస్త్ర అధ్యయనాలు అందుబాటులో ఉండాలి. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని కాకతీయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ లైబ్రరీ సెప్టెంబర్ 16, 2026న నిర్వహించిన "మ్యాక్సిమైజింగ్ ప్రాజెక్ట్ మ్యూస్ అండర్ వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్: డిస్కవర్, యాక్సెస్ అండ్ షేర్ నాలెడ్జ్" వెబినార్ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది కేవలం ఒక ఆన్‌లైన్ అవగాహనా కార్యక్రమం మాత్రమే కాదు; భారతీయ ఉన్నత విద్యలో డిజిటల్ జ్ఞాన వనరులను సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేసే కార్యక్రమం.



ఈ కార్యక్రమంలో ప్రధానంగా ప్రస్తావించిన వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ (ONOS) భారతదేశంలోని ఉన్నత విద్య, పరిశోధనా సంస్థలకు అంతర్జాతీయ స్థాయి విద్యా వనరులను అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ స్థాయి కార్యక్రమం. ఒనోస్ 2025 జనవరి 1 నుంచి అమలులోకి వచ్చింది. దీని మొదటి దశ 2025–2027 సంవత్సరాలకు ఆమోదించబడింది. ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్ సెంటర్ ( INFLIBNET) ద్వారా ఈ జాతీయ సబ్‌స్క్రిప్షన్ల సమన్వయం జరుగుతోంది.

ఒనోస్‌లో భాగంగా అనేక అంతర్జాతీయ ప్రచురణ సంస్థల జర్నళ్లు భారతీయ విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు అందుబాటులోకి వస్తున్నాయి. అధికారిక ఒనోస్ జాబితా ప్రకారం ప్రస్తుతం ప్రాజెక్ట్ మ్యూస్ ప్రీమియం కలెక్షన్ కింద 751 జర్నళ్లు నమోదై ఉన్నాయి. మరోవైపు ప్రాజెక్ట్ మ్యూస్ మొత్తం ప్లాట్‌ఫారమ్‌లో 800కు పైగా పీర్-రివ్యూడ్ జర్నళ్లు, లక్షకు పైగా పుస్తకాలు, 400కు పైగా యూనివర్సిటీ ప్రెస్‌లు, శాస్త్రీయ సంఘాలు, ఇతర ప్రచురణ సంస్థల కంటెంట్ ఉందని మ్యూస్ స్వయంగా పేర్కొంటోంది.



- డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.

ramkishore.1504@gmail.com

**ప్రాజెక్ట్ మ్యూస్ (Project MUSE):** ప్రధానంగా హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ రంగాల్లో నాణ్యమైన పరిశోధనా కంటెంట్‌ను అందించే ప్రముఖ డిజిటల్ వేదిక. 1995లో జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ ప్రెస్, మిల్టన్ ఎస్. ఐసెన్‌హోవర్ లైబ్రరీ సహకారంతో ఇది ప్రారంభమైంది. ప్రస్తుతం విశ్వవిద్యాలయ ప్రెస్‌లు, శాస్త్రీయ సంఘాలు, లాభాపేక్షలేని పరిశోధనా ప్రచురణ సంస్థల నుంచి కంటెంట్‌ను సమీకరించి ప్రపంచవ్యాప్తంగా పరిశోధకులకు అందిస్తోంది. జర్నళ్లు, పుస్తకాలను ఒకే వేదికలో శోధించే సౌకర్యం, పూర్తి పాఠ్యాన్ని చదివే అవకాశం, డౌన్‌లోడ్ మరియు ప్రింటింగ్ వంటి సౌకర్యాలు దాని ముఖ్య లక్షణాలు.

ఈ వనరుల అసలు విలువ "జర్నల్ ఉంది" అనే విషయంతో ముగిసిపోదు. పరిశోధకుడు ఒక అంశంపై పరిశోధన చేసేటప్పుడు గత పరిశోధన ఏమిటి?,అదే అంశంపై ఇటీవల కాలంలో వచ్చిన కొత్త సిద్ధాంతాలు ఏమిటి?, వివిధ దేశాల్లో ఆ అంశంపై ఏ విధమైన చర్చ జరుగుతోంది?, ఒక సిద్ధాంతానికి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు ఉన్నాయి ? అనే విషయాలను తెలుసుకోవాలి. ప్రాజెక్ట్ మ్యూస్‌లోని పీర్-రివ్యూడ్ కంటెంట్ ఈ సాహిత్య సమీక్ష ప్రక్రియకు ఉపయోగపడుతుంది. ముఖ్యంగా పరిశోధనా ప్రతిపాదన తయారీ, పీహెచ్‌డీ థీసిస్, డిసర్టేషన్, పరిశోధనా పత్రాల రచన, సాహిత్య సమీక్ష, బోధనా సామగ్రి తయారీ వంటి కార్యకలాపాల్లో దీని ప్రాముఖ్యత ఎక్కువగా ఉంది.

మరొక ముఖ్యమైన అంశం అంతరశాస్త్ర పరిశోధన దీనినే ఇంటర్ డిసిప్లినరీ అప్రోచ్ లేదా రీసెర్చ్ అంటాము. ఆధునిక సమస్యలు కేవలం ఒక్క విద్యాశాఖ పరిధిలో ఉండటం లేదు. వాతావరణ మార్పు ఆర్థికశాస్త్రం, రాజకీయశాస్త్రం, సమాజశాస్త్రం, పర్యావరణ అధ్యయనం వంటి అనేక రంగాలతో సంబంధం కలిగి ఉంటుంది. కృత్రిమ మేధస్సు కంప్యూటర్ సైన్స్‌కే పరిమితం కాదు. న్యాయ శాస్త్రం, నైతికత, విద్య, ఉద్యోగాలు, తత్వశాస్త్రం, సమాజ శాస్త్రం వంటి అంశాలతోనూ అనుసంధానమై ఉంది. మ్యూస్‌లోని విస్తృత హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ కంటెంట్ ఇటువంటి అంతరశాస్త్ర (ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్) కు సహకరిస్తుంది.

ఇక్కడ గ్రంథాలయ వృత్తి నిపుణుల పాత్ర కూడా కీలకం. కేవలం డేటాబేస్‌కు యూజర్‌నేమ్, పాస్‌వర్డ్ ఇవ్వడంతో మాత్రమే ఆధునిక గ్రంథపాలకుడి పని ముగిసిపోదు. ఏ డేటాబేస్‌లో ఏ సమాచారం ఉంది, కీవర్డ్ శోధన ఎలా చేయాలి, ఫిల్టర్లు ఎలా ఉపయోగించాలి, పీర్-రివ్యూ చేసిన వ్యాసాలను ఎలా గుర్తించాలి, సరైన సైటేషన్ ఎలా ఇవ్వాలి, కాపీరైట్ అలాగే ఫెయిర్ యూజ్ నియమాలను ఎలా పాటించాలి వంటి అంశాల్లో విద్యార్థులకు, పరిశోధకులకు శిక్షణ ఇవ్వడం అవసరం. అందుకే ఇలాంటి వెబినార్లు "వనరుల పరిచయం" కంటే "వనరుల వినియోగ సామర్థ్యం" పెంచే కార్యక్రమాలుగా చూడాలి.

ఒనోస్(ONOS)లో వనరులను ఎలా పొందాలన్నది కూడా ముఖ్యమే. అధికారిక సమాచారం ప్రకారం స్టాటిక్ ఇంటర్నెట్ ప్రోటోకాల్ ( – IP) ఉన్న సంస్థల్లో క్యాంపస్ నెట్‌వర్క్ ద్వారా నేరుగా ప్రాప్యత లభిస్తుంది. క్యాంపస్ వెలుపల వినియోగానికి (ఇన్‌ఫ్లిబ్‌నెట్ యాక్సెస్ మేనేజ్మెంట్ ఫెడరేషన్ – ఐ.ఎన్.ఫ్.ఈ.డీ) ఆధారిత గుర్తింపు వ్యవస్థను ఉపయోగించవచ్చు. స్టాటిక్ ఐపీ లేని సంస్థల్లో సంస్థాగత వినియోగదారులకు ఇన్‌ఫ్లిబ్‌నెట్ నిర్వహించే గుర్తింపు వ్యవస్థ ద్వారా లభ్యత కల్పించే విధానం అందుబాటులో ఉంది.

అయితే ఇక్కడ ఒక జాగ్రత్త అవసరం. డేటాబేస్ అందుబాటులో ఉండటం మాత్రమే పరిశోధన నాణ్యతకు హామీ ఇచ్చినట్లు కాదు. వ్యాసాన్ని విమర్శనాత్మకంగా చదవడం, రచయిత విశ్వసనీయతను పరిశీలించడం, పరిశోధనా పద్ధతిని అర్థం చేసుకోవడం, ఆధారాలను ధృవీకరించడం, సరైన సైటేషన్ ఇవ్వడం, ప్లేజరిజం నివారించడం వంటి అకడమిక్ నైతిక విలువలు కూడా అంతే అవసరం. డిజిటల్ లభ్యత పెరిగిన కొద్దీ సమాచారాన్ని విమర్శనాత్మకంగా విశ్లేషించే సామర్థ్యం కూడా పెరగాలి.

కాకతీయ విశ్వవిద్యాలయం లైబ్రరీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇన్‌ఫ్లిబ్‌నెట్, ప్రాజెక్ట్ మ్యూస్, ఐగ్రూప్ ఇండియా  వంటి సంస్థల సహకారం మరో ప్రత్యేకత. సెప్టెంబర్ 16, 2026 సాయంత్రం 4 గంటల నుంచి కార్యక్రమం జరిగింది. నమోదు చేసుకున్న వారికి వారి రిజిస్టర్డ్ ఈమెయిల్ ద్వారా వెబినార్ లింక్ పంపే విధానం కూడా సూచించబడింది. ఇదే కార్యక్రమాన్ని ఒనోస్ అధికారిక వెబ్‌సైట్ కూడా 2026 సెప్టెంబర్ 16న సాయంత్రం 4 గంటలకు జరిగే అవుట్‌రీచ్ కార్యక్రమంగా నమోదు చేసింది.

చివరిగా చూస్తే, ఒనోస్ లక్ష్యం ఖరీదైన అంతర్జాతీయ పరిశోధనా వనరులను కొన్ని పెద్ద విశ్వవిద్యాలయాలకే పరిమితం చేయకుండా విస్తృత విద్యా సమాజానికి అందుబాటులోకి తీసుకురావడం. ఇన్‌ఫ్లిబ్‌నెట్ ప్రకారం ఈ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థలు, పరిశోధనా సంస్థలకు వేలాది పూర్తి పాఠ్య జర్నళ్లకు ప్రాప్యత కల్పించే లక్ష్యం ఉంది.

అందువల్ల ప్రాజెక్ట్ మ్యూస్–ఒనోస్ అనుసంధానం ఒక డిజిటల్ సబ్‌స్క్రిప్షన్‌గా మాత్రమే చూడకూడదు. ఇది గ్రంథాలయం నుంచి ప్రపంచ జ్ఞాన సమాజానికి వెళ్లే వంతెన. అయితే ఆ వారధి ప్రయోజనం పొందాలంటే విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, గ్రంథపాలకులు అందరూ అందుబాటులో ఉన్న వనరులను చురుకుగా, బాధ్యతాయుతంగా, పరిశోధనా నైతికతతో వినియోగించాలి. "డిస్కవర్, యాక్సెస్ అండ్ షేర్ నాలెడ్జ్" అనే ఈ కార్యక్రమ సందేశం అసలు అర్థం కూడా అదే. జ్ఞానాన్ని కేవలం పొందడం కాదు, దాన్ని పరిశోధనగా, ఆలోచనగా, కొత్త జ్ఞాన సృష్టిగా మార్చడం.

Printer, Publisher by Palle Ravi Vamshi Mohan on behalf M/s Creative Media Group by Printed at Ramani Web Offset Printers H.No. 8-82/11/1, Autonagar, Bommakal Village, Mdl&Dist: Karimnagar-505001. T.S. Published at H.No. 2-1-14, Saraswathi Nagar, Vidyaranyapuri, Mdl: Hanamkonda, Dist: Warangal-506009. T.S. Editor: Dr PR Vamshimohan.

# బీసీలను ఏకం చేస్తాం

## మాకు పథకాలు కాదు.. సీట్లు కావాలి

- బీసీలకు న్యాయం జరిగే వరకూ ఉద్యమం
- జనరల్ సీట్లు అందరివీ
- నోట్లు వాళ్లవి.. ఓట్లు మావి.. ఇక కొనుడు బంద్ చేయాలి
- వరంగల్ జనరల్ మేయర్ స్థానం బీసీలకే దక్కాలి
- అక్టోబర్‌లో పరకాలలో బీసీల బహిరంగ సభ
- ఉమ్మడి వరంగల్‌లో 8 భారీ సభలు..
- ఓబీసీ ప్రెసిడెంట్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్





బీసీలకు అధికారం ఒకరు పెడితే వచ్చే బిక్ష కాదు..న్యాయంగా వచ్చే రాజకీయ వాటా, వాటినే అడుగుతున్నాము. మెజారిటీగా ఉన్న బిసిలు రాజకీయ అంతిమ తీర్పు ఇవ్వగల శక్తి ఉన్నవాళ్లే అని ఓబీసీ ప్రెసిడెంట్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. బీసీలకు న్యాయం జరిగే వరకూ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. జనరల్ స్థానాలు అన్ని వర్గాల వారు పోటీ చేసే అవకాశమున్నవని, కానీ అవి ఒక్క వర్గానికే పరిమితమైనట్లుగా మారాయని విమర్శించారు. నోట్లు కొందరివి.. ఓట్లు బీసీలవిగా మారిన పరిస్థితిని ఇక మార్చాల్సిన సమయం వచ్చిందన్నారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, ఉద్యోగాలు, విద్య, ఆర్థిక అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. బీసీ ఉద్యమంలో డప్పులు ఎన్ని ఉన్నా శబ్దం చేసే లక్ష్యం..భావజాలం ఒకటే అని స్పష్టం చేశారు. డిజిటల్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో తన రాజకీయ, విద్యా, సామాజిక ప్రస్థానంతో పాటు వరంగల్ అభివృద్ధి, బీసీల హక్కులు, భవిష్యత్ కార్యాచరణపై సుందర్‌రాజ్ యాదవ్ మాట్లాడారు.

*- అక్షరశక్తి, ప్రధాన ప్రతినిధి*



## బీసీలకు సీట్లు దక్కే వరకూ పోరాటం...

బీసీలకు సంక్షేమ పథకాలు అందించడం మాత్రమే సామాజిక న్యాయం కాదని సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. రాజకీయ అధికారంలో వాటా, చట్టసభల్లో ప్రాతినిధ్యం, పార్టీ పదవుల్లో సముచిత స్థానం, ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు కల్పించినప్పుడే బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. బీసీల ఓట్లను ఎన్నికల సమయంలో వినియోగించుకుని, సీట్లు ఇచ్చే సమయంలో పక్కన పెట్టే విధానం ఇక కొనసాగకూడదన్నారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. పార్టీలన్నీ బీసీల ఓట్లు కావాలని కోరుకుంటున్నాయని, కానీ వారికి తగిన సంఖ్యలో సీట్లు ఇవ్వడంలో వెనుకంజ వేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల ముందు ఒక మాట, ఎన్నికల తర్వాత మరో మాట చెప్పే రాజకీయాలకు ముగింపు పలకాలని అన్నారు. బీసీలకు న్యాయం జరిగే వరకు ఓబీసీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు, ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు.



### జనరల్ అంటే అందరిదీ.. ఆ ఒక్క వర్గానిది కాదు

జనరల్ స్థానాలు అన్ని కులాలు, వర్గాల వారు పోటీ చేయడానికి ఉద్దేశించినవని సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. రిజర్వేషన్ స్థానాలు మినహా జనరల్ స్థానాలంటే ఒకే వర్గానికి చెందిన అభ్యర్థుల పేర్లే వినిపించే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ముఖ్యంగా వరంగల్ మేయర్ స్థానం జనరల్‌గా మారినప్పుడు ఫలానా రెడ్డి, మరో రెడ్డి అంటూ చర్చ జరగడం ఏమిటని ప్రశ్నించారు. బీసీల నుంచి నాయకులు లేరా? బీసీల్లో సామర్థ్యం ఉన్నవారు లేరా? అని నిలదీశారు. జనరల్ మేయర్ స్థానాన్ని ఈసారి బీసీలకే దక్కేలా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని తెలిపారు. ఓటర్లు తమ ఓట్ల విలువను గుర్తించాలని, డబ్బులు తీసుకుని ఓట్లు వేసే విధానాన్ని తిరస్కరించాలని పిలుపునిచ్చారు. బీసీలు రాజకీయంగా ఏకమైతే జనరల్ స్థానాల్లోనూ తమ అభ్యర్థులను గెలిపించుకునే శక్తి వస్తుందని అన్నారు.

### బీసీల చైతన్యం కోసం బహిరంగ సభ

అక్టోబర్‌లో పరకాలలో బీసీల బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సుందర్‌రాజ్ యాదవ్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 8 ప్రాంతాల్లో సభలు నిర్వహించి బీసీలకు రాజకీయ, సామాజిక హక్కులపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. అన్ని పార్టీల్లో ఉన్న బీసీలను కలుపుకుని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. బీసీలు ఏ పార్టీలో ఉన్నా వారికి ఎదురవుతున్న సమస్యలు ఒకేలా ఉన్నాయని అన్నారు. బీసీలకు తగిన గుర్తింపు ఇవ్వకుండా ఎన్నికల సమయంలో మాత్రమే వారిని గుర్తు చేసుకునే విధానం మారాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బీసీల హక్కులపై చర్చ మొదలైందని, ఈ పరిస్థితిని రాజకీయ ప్రాతినిధ్యంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల ఉద్యమం బలపడితే డబ్బులు లేకుండానే అభ్యర్థులు గెలిచే పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రతి ఇంటి నుంచి బీసీ నినాదం మొదలుకావాలని, ప్రతి కుటుంబం తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

### ఉద్యోగాలు, విద్యకు ఓబీసీ కార్యాచరణ

బీసీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అక్టోబర్ 9న మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ సహకారంతో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని సుందర్‌రాజ్ యాదవ్ తెలిపారు. ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల్లో బీసీలకు అవకాశాలు కల్పించేందుకు కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. బీసీ యువతకు కేవలం రాజకీయ నినాదాలు సరిపోవని, విద్యా, సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా యువతను ఉద్యోగాలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. బీసీలు ఆర్థికంగా ఎదగాలంటే విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఓబీసీ సంస్థ ద్వారా బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఉపాధి అవకాశాలను అన్వేషిస్తున్నామని చెప్పారు. బీసీలు ఉన్నత స్థాయికి ఎదగకుండా అడ్డుకునే పరిస్థితులు ఉన్నాయని, వాటిని ఎదుర్కొనేందుకు సామాజిక ఐక్యత అవసరమన్నారు. ఓసీలు తమకు శత్రువులు కాదని, అయితే బీసీలకు దక్కాల్సిన అవకాశాలను ఇతరులు ఆక్రమించకూడదని స్పష్టం చేశారు.

### ఈడబ్ల్యూఎస్, ఆదాయ పరిమితులపై ప్రశ్నలు

బీసీలకు, ఓసీలకు పేదరికాన్ని నిర్ణయించే ఆదాయ పరిమితుల్లో తేడా ఎందుకు ఉందని సుందర్‌రాజ్ యాదవ్ ప్రశ్నించారు. బీసీలకు రూ.1.50 లక్షల ఆదాయం లోపు ఉంటే పేదలుగా పరిగణిస్తున్నారని, ఓసీలకు రూ.8 లక్షల ఆదాయం లోపు ఉంటే పేదలుగా పరిగణించడం ఏ విధమైన న్యాయమని నిలదీశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలోనూ రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని కోరారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కారణంగా బీసీల ఉద్యోగ అవకాశాలకు నష్టం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలంటే విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సి ఉందన్నారు. బీసీల ఓట్లను తీసుకుని వారికి సీట్లు ఇవ్వకపోవడం సరైన విధానం కాదని చెప్పారు. పార్టీలన్నీ తాము బీసీలకు అనుకూలమా, వ్యతిరేకమా ముందుగానే స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

### నగర అభివృద్ధికి మంచి విజన్ కావాలి

వరంగల్ నగరానికి అభివృద్ధి అవకాశాలు విస్తారంగా ఉన్నాయని సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. అయితే వాటిని వినియోగించుకునేందుకు స్పష్టమైన ప్రణాళిక, దాన్ని అమలు చేసే నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. కుడా ద్వారా మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరల్లో ఇళ్లు అందించవచ్చని తెలిపారు. నగరానికి బయట అపార్ట్‌మెంట్లు నిర్మించి రూ.30 లక్షల లోపు ధరలకు అందిస్తే మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. కుడా పరిధిలోని ప్రైవేట్ భూములను అభివృద్ధి చేయడంతో పాటు ప్రభుత్వ స్థలాలను కూడా వినియోగించుకోవాల్సి ఉందన్నారు. సరైన ప్రణాళికతో పనిచేస్తే ఒక్క పశ్చిమ నియోజకవర్గానికే రూ.500 కోట్ల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉందని తెలిపారు. కుడా ద్వారా వచ్చే ఆదాయంలో 75 శాతం స్థానికంగానే ఖర్చు చేయాలనే నిబంధన ఉందన్నారు. భూముల మార్టిగేజ్ చార్జీలు వసూలు చేస్తే కుడాకు భారీ ఆదాయం వస్తుందని చెప్పారు. తన హయాంలో పలువురికి నోటీసులు ఇచ్చినా ఆ అంశం తర్వాత నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు.

### ఐటీ , టూరిజంతో ఉపాధి అవకాశాలు

వరంగల్‌లో ఐటీ రంగాన్ని విస్తరించాలనే ఉద్దేశంతో తాను పనిచేశానని సుందర్‌రాజ్ యాదవ్ తెలిపారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ ఐటీ కేంద్రంగా ఎదగాలని భావించానన్నారు. అమెరికా పర్యటనలో 13 కంపెనీలతో చర్చించి వరంగల్‌లో సంస్థలు ఏర్పాటు చేసేందుకు ఒప్పించానని చెప్పారు. మడికొండలో ఐటీ రంగానికి కేటాయించిన స్థలం చుట్టూ పారిశ్రామిక ప్రాంతం ఉండటంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. నగర కేంద్రంలోని ప్రభుత్వ స్థలాల్లో ఐటీ టవర్లు నిర్మించి కంపెనీలకు కేటాయిస్తే స్థానిక యువతకు ఉద్యోగాలు లభించేవని చెప్పారు. ప్రస్తుతం వరంగల్ యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. దేవునూరు గుట్టల్లోని 5 వేల ఎకరాల్లో పర్యాటక అభివృద్ధికి ప్రణాళిక రూపొందించామని, డిస్నీల్యాండ్ తరహా ప్రాజెక్టును తీసుకురావాలనుకున్నామని తెలిపారు. ఇందుకోసం 500 ఎకరాలు కుడా కేటాయించేందుకు సిద్ధమని లేఖ ఇచ్చిందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ లాజిస్టిక్ హబ్ ఏర్పాటు చేస్తే వరంగల్ ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు.



### తండ్రి మాటే జీవితానికి బాట

1970 జనవరి 1న వడ్డేపల్లిలో జన్మించిన సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ తన కుటుంబ నేపథ్యాన్ని చిట్‌చాట్‌లో వివరించారు. తల్లిదండ్రులు లక్ష్మీరాజం, వరలక్ష్మి దంపతుల పది మంది సంతానంలో తానే చివరివాడినని తెలిపారు. తండ్రి ఎక్సైజ్ శాఖలో పనిచేసేవారని, చదువుపై ఎంతో మక్కువ ఉండేదని చెప్పారు. కుటుంబంలోని అందరికీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయించారని, ఆడపిల్లలను చదివించేందుకు వెనుకాడిన కాలంలోనే తన రెండో అక్కను సివిల్స్ రాయించారని గుర్తుచేశారు. తండ్రి లాహోర్‌లో చదువుకున్నారని, స్వాతంత్ర్యం అనంతరం కుటుంబం వరంగల్‌లో స్థిరపడిందన్నారు. రూ.10 వేల ఫీజు చెల్లించలేక హైదరాబాద్‌లో డిగ్రీలో చేరానని, అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ, కేయూలో ఎంబీఏ, పీహెచ్‌డీ పూర్తి చేశానని తెలిపారు. 1991లో రూ.1,200 మొదటి జీతంతో ఉద్యోగ జీవితం ప్రారంభమైందన్నారు. తండ్రి భీమారంలోని ఇల్లు అమ్మి ఇచ్చిన రూ.1.50 లక్షలతో కంప్యూటర్ శిక్షణా కేంద్రానికి బీజం పడిందని చెప్పారు. 1992లో మాస్టర్‌జీ ఇన్‌స్టిట్యూట్స్ ప్రారంభమైందని, ప్రొఫెసర్ జయశంకర్ ప్రోత్సాహంతో విద్యా రంగంలోకి అడుగుపెట్టానన్నారు. 2001 నుంచే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నానని, 2009 నుంచి మాస్టర్‌జీ వేదికగా ఉద్యమ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. 2015, 2021లో ఎమ్మెల్సీ అవకాశాలు చేజారాయని, కుడా చైర్మన్, మేయర్ పదవులపై హామీలు వచ్చినా అమలు కాలేదని చెప్పారు. అయినప్పటికీ ప్రజా జీవితం, బీసీ ఉద్యమం, వరంగల్ అభివృద్ధి కోసం తన ప్రయాణం కొనసాగుతుందని సుందర్‌రాజ్ యాదవ్ స్పష్టం చేశారు.